# వచ్చే ఎన్నికల్లో జూపల్లికి డిపాజిట్ గల్లంతే..


వనపర్తిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

- కొల్లాపూర్‌కు పట్టిన పీడను వదిలించాలి
- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- వనపర్తిలో కొల్లాపూర్ ప్రాంత ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం

వనపర్తి టౌన్, అక్టోబర్ 29: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు డిపాజిట్ గల్లంతేనని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో కొల్లాపూర్ ప్రాంత ప్రజలు, విద్యావంతులు, మేధావులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వార్థ నాయకత్వం, అధికారం కోసం రంగులు మార్చే నాయకులు, దౌర్జన్యం చేస్తున్న నేతలు ఒకవైపు, గ్రామగ్రామాన అభివృద్ధి చేసే నేతలు మరోవైపు ఉన్నారని దీన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వనపర్తికి పోటీగా కొల్లాపూర్‌ను అభివృద్ధి చేసుకోవాలని కొల్లాపూర్‌ను విద్యాకేంద్రంగా మార్చడానికి కృషి చేయాలన్నారు. కుటుంబ పెద్ద మంచిగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందని, చాలామంది సోషల్‌మీడియా పెట్టిన పోస్టుల వల్లనే విజయాలు వరించవని వాటిని నమ్మవద్దని, మనమందరం కష్టపడితే కొల్లాపూర్‌కు పట్టిన పీడ విరుగుడవుతుందని, బీఆర్‌ఎస్ గెలుపుతోనే కొల్లాపూర్ అభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు అభిలాష్‌రావు మట్లాడుతూ అభివృద్ధి పనులకు ప్రజాదరణను ఉదాహరణలతో సహా వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రంగినేని అభిలాష్‌రావు, జెడ్పీటీసీలు కిరణ్‌కుమార్‌గౌడ్, రాజాగౌడ్, ఎంపీపీలు కమలేశ్వరరావు, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్, కొల్లాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ సోమనాథ్‌నాయుడు, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మునిరుద్దీన్, ఇంద్రసేనారెడ్డి, చిన్నారెడ్డి, సత్యనారాయణగౌడ్, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఇతర నాయకులు ఉన్నారు.

### పెద్దకొత్తపల్లి నుంచి 300మంది చేరిక

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 29: మండలంలోని మారేడుమాన్‌దిన్నె, ముష్టిపల్లి, గంట్రావుపల్లి, సాతాపూర్ గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు దాదాపు 300మంది ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజాగౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు నాగరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నర్సింహ, ప్రేమ్‌రాజారావు తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరిక

పెంట్లవెల్లి/పాన్‌గల్/ వీపనగండ్ల, అక్టోబర్ 29 : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్స్ పార్టీ 11వ వార్డు సభ్యురాలు సయ్యద్ గౌసియాబేగంతో పాటు మరో పది మంది ఆదివారం ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు, మండల యూత్ అధ్యక్షుడు రమణయదవ్, మంచాలకట్ట సర్పంచ్ విజయ్, బీఆర్‌ఎస్ నాయకులు శేషేంద్రప్రసాద్, సయ్యద్‌నబీ, సమ్మద్, సురేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు. పాన్‌గల్ మండలంలోని జమ్మాపూర్‌లోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 30మంది యువకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరా రు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్, జ్యోతినందన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ రాజేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వీపనగండ్ల మండలం కల్వారాలకు బీజేపీ నాయకులు వనపర్తిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.


బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# బీఆర్‌ఎస్‌తోనే.. తండాలఅభి వృద్ధి

- మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం
- విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

చారకొండ, అక్టోబర్ 29 : తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని సారంబండ తండా, దొందులగుట్టతండాలకు చెందిన వంద మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ గువ్వల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసి, ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. గతంలో గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోలేదని, బీఆర్‌ఎస్ హయాంలో తండాలు అభివృద్ధితో కళకళలాడుతున్నాయని చెప్పారు. దేశంలోనే ఎక్కడాలేని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు అండగా నిలుస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలుస్తున్నారని ఆయన వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజునాయక్, ఎంపీటీసీ లలితాబాల్‌సింగ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు కమలాకర్‌రావు, రాంకొండ, నిర్మల్‌రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న చేరికలు

అమ్రాబాద్, అక్టోబర్ 29 : నల్లమల ప్రాంతమైన అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో వివిధ పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో పదర మండలంలోని జ్యోతినాయక్‌తండాకు చెందిన 40మంది కాంగ్రెస్ పార్టీ నాయకులకు గువ్వల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యవహారశైలి నచ్చక బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మూడో సారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం



కల్వకుర్తిలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యం
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- కల్వకుర్తిలో ఇంటింటి ప్రచారం
- గులాబీ గూటికి చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

కల్వకుర్తి, అక్టోబర్ 29 : రాష్ట్రం అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని కల్వకుర్తి ఎమ్మెల్యే , బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి మున్సిపాలిటీ హనుమాన్‌నగర్‌లోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కాలనీలోని ఇండ్లకు వెళ్లి ఓటర్లను కలిశారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమాని బీఆర్‌ఎస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. కాలనీలలో చాలా వేగంగా అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోసారి తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీశైలం, బోజిరెడ్డి, సూర్య ప్రకాశ్‌రావు, సైదులు గౌడ్, తాహేర్ అలీ, కిశోర్‌రెడ్డి, శ్రీను, వా ర్డు అధ్యక్షుడు భగత్‌సింగ్, శ్రీనివాస్‌గౌడ్, భీము డు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### బీఆర్‌ఎస్ చేరిన కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల, అక్టోబర్ 29 : మండలంలోని పల్లె తండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు 60 మంది సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఠాగూర్, దేవేందర్, బాలు నాయక్, వెంకటేశ్, రమేశ్, చక్రనాయక్, వార్డు సభ్యుడు ఏర్పుల శివలింగం తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ మండల నాయకులు ఉన్నారు.


మహిళలను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

### సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

కడ్తాల్, అక్టోబర్ 29 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో మరో సారి గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని మక్తమాదారం, న్యామతాపూర్ గ్రామాల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల మేలు కోసమే పని చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మర్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బిజినేపల్లి యువకులు

# బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- జోరుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

బిజినేపల్లి, అక్టోబర్ 29 : తెలంగాణలో బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువకులు 55 మంది ఆదివారం ఎమ్మెల్యే మర్రి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అశోక్, కృష్ణయ్య, రాములు, కురుమూర్తి, బాలకొండయ్య, శ్రీనివాసులు, మొల్గర అశోక్, నాగరాజు, గార్వల అంజి, శివ, కరిగేల ప్రకాశ్‌తో పాటు 55 మంది ఉన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమయ్య, ఎంపీటీసీ బాలస్వామి, విజయ్, మహేశ్వరరావు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ మహేశ్వర్‌రెడ్డి, పర్వతాలు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన ఎండబెట్ల, శ్రీపురం గ్రామస్తులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 29 : నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్లకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు 20మంది, నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు దాదాపు 30 మంది ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు మెచ్చి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తకు సమన్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

### బీఆర్‌ఎస్‌లోకి వివిధ పార్టీల నేతలు

తాడూరు, అక్టోబర్ 29 : మండలంలోని యాదిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన వందమంది ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, ఆ అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, సర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు పర్వతాలుగౌడ్, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.